14న అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - మల్కాపురం: 63వ వార్డు కాకరలోవ గ్రామం భగత్ సింగ్ జంక్షన్ కోడెలలో దళిత హక్కుల పోరాట సమితి గోడ పత్రికను డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి గుడాల రాంబాబు ఆవిష్కరించారు. అనంతరం గుడాల రాంబాబు మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14న రాంజీ బీమా బాయిలకు జన్మించిన అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని సుమారు రెండు సంవత్సరముల 11 నెలల 18 రోజులు సుదీర్ఘ రచన కాలములో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారని, అనేక సవరణలను స్వీకరించారని, భారత దేశాన్ని హిందూ రాష్ట్రంగా ప్రకటించాలని హిందూ చాందచవాదుల కోరికకు లౌకిక వాదుల సహకారంతో అడ్డుకట్ట వేశాన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడం ద్వారా ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లు రద్దు చేయకుండానే రద్దయిపోయే పరిస్థితి కల్పించిందని, అతి పెద్ద దేశముగా భారతదేశం ఉండగా ఉత్తర భారతదేశంలో ఆవు పేరుతో దళితులు ముస్లింలను హత్యలు చేస్తున్నారన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ప్రకారం ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించి ఆచరించే హక్కు కల్పిస్తే దాన్ని సిఏఏ ఎన్ ఆర్‌సిలు కాలరాస్తున్నా యన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని వాడవాడలా నిర్వహించి జయప్రదం చేయాలని డీహెచ్‌పీ ఎస్ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్ర మంలో దళిత హక్కుల పోరాట సమితి వైస్ ప్రెసిడెంట్ మండే సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కూరాకుల శంకర్రావు, కనకేశ్వరరావు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

జనసేనాని వ్యాఖ్యలను ఖండించిన ఉక్కు పోరాట కమిటీ

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను ఉక్కు పోరాట కమిటీ నాయకులు ఖండించారు. అనకాపల్లిలో జరిగిన ఎన్నికల సభలో పోరాట కమిటీపై చేసిన వ్యాఖ్యలు అర్థరహితంగాను, అసత్యాలతోను ఉన్నాయన్నారు. ఇది పోరాట కమిటీపై ప్రజల్లో తప్పుడు సందేశాలు కలిగించేలా ఉన్నాయని, తప్పుడు ప్రచారాలు మాని ఆంధ్రుల హక్కు అయన విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం కృషి చేయాలని అన్నారు. పవన్ కళ్యాణ్ పోరాట కమిటీని ప్రధాని వద్దకు తీసుకెళ్తామని ఏ రోజు చెప్పలేదని అన్నారు. వ్యాపారం చేయడం ప్రభుత్వ విధానం కాదని, ప్రైవేటీకరణ అనేది ప్రభుత్వ విధాన నిర్ణయం అంటూ మీరు చెప్పింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. విశాఖలో మోడీ పాల్గొన్న బహిరంగ సభలో ముందుగా ఒక గంట పాటు మోడీతో మాట్లాడిన మీరు కనీసం మోడీచే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ అమ్మడం లేదని, కనీసం సెయిల్‌లో కలుపుతామనే ప్రకటన ఇప్పించ లేకపోయారనే విషయం ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. మొదటి నుంచి పోరాట కమిటీ ప్రధానిని కలవాలని ప్రయత్నం చేస్తూనే ఉందని, కానీ దానికి మీతో సహా ఏ ఒక్కరు సహకరించలేదని విషయం వాస్తవమన్నారు.

రాష్ట్రంలోని అఖిలపక్ష పార్టీలన్నీ కలిసి ప్రధానిని కలవాలని 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మితే సహించేది లేదని చెప్పాలని అన్నారు. పోరాట కమిటీపై విమర్శలు మాని ఇప్పటికైనా కూటమి పార్టీ తరఫున ప్రధానిచే విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మడం లేదని, సెయిల్‌లో కలుపుతామని ప్రకటన చేయించాలని ఉక్కు పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ పిలుపునిచ్చారు.

అభ్యర్థుల గెలుపు బాధ్యత వైసీపీ కార్యకర్తలదే

విశాలాంధ్ర - విశాఖ సిటీ: పరీక్షలు రాసే విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేందుకు తల్లిదండ్రులు ఎలా బాధ్యత వహిస్తారో కార్యకర్తలు అటువంటి బాధ్యత చేపట్టాలని విశాఖ వైసీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి అన్నారు. సోమవారం గాజువాక నియోజకవర్గం అభ్యర్థి గుడివాడ అమరనాథ్ ఆధ్వర్యంలో సోమవారం వడ్లపూడిలో జరిగిన కార్యకర్తల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యకర్తలకు అండగా ఉండి వారి ఉన్నతికి సహకరిస్తానని అన్నారు. విశాఖకు తలమానిక మైన కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న పిఎస్‌యూలను పబ్లిక్ సెక్టార్‌లో ఉంచేందుకు ఎంతవరకైనా పోరాడతామని ఆమె అన్నారు. గత అయిదేళ్లలో గాజువాకలో జరిగిన అభివృద్ధి మున్ముందు కొనసాగాలంటే వైసీపీ గెలుపు అనివార్యమన్నారు. విశాఖపట్నం అభివృద్ధి ప్రజల సమస్యలపై గతంలోనే తాను బొబ్బిలి, విజయనగరం ఎంపీగా వున్నపుడు పార్లమెంటులో మాట్లాడానన్నారు. మంత్రి గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ గాజువాకలో మహిళా లోకం వైఎస్సార్సీపీ పక్షాన జగన్మోహన్ రెడ్డి పట్ల పూర్తి అనుకూలంగా వున్నారని అన్నారు. పనిచేసే ప్రతీ కార్యకర్తకు మంచి గుర్తింపు నిస్తామని ఆయన చెప్పారు. తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ కులాలకు, పార్టీలకు, మతాలకు అతీతంగా పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించారని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా జగన్ మోహన్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని ఆయన గాజువాక ప్రజలను కోరారు.

మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

విశాలాంధ్ర - పెందుర్తి: అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు 6 వేలు పింఛన్ ఇస్తామని ప్రకటించిన ఎన్డీఏ నేతలు ప్రధాని నరేంద్ర మోడీ, టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం జనసేన, టిడిపి నాయకులు సోమవారం సాయంత్రం క్షీరాభిషేకం చేశారు. జనసేన పార్టీ రూరల్ జిల్లా అధ్యక్షుడు, పెందుర్తి నియోజకవర్గం కూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, టిడిపి నాయకులు వేగి పరమేశ్వరరావు, వేగి గోవింద్, జనసేన నాయకులు సేనాపతి సోమశేఖర్, పిన్నింటి పార్వతీ, గొర్లె అప్పారావు, అయిత సింహాచలం, రామారావు తదితరులు, కూటమి నేతల ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు, శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలిసిన నాయకులను అధికారంలోకి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. చంద్రబాబు ఏకకాలంలో పెన్షన్ మొత్తాన్ని 2 వేలకు పెంచితే, జగన్ ఐదేళ్లు ఊరించి కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఉద్ఘాటించారు. జగన్ తన కేసులు మాఫీ కోసం రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేశారని విమర్శించారు.

ఏయూకి ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వ విద్యాలయం ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2024, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2024లో స్థానం సంపాదించింది. ఈ మేరకు ఆ సంస్థ దీనికి సంబంధించిన సర్టిఫికేట్, మెడల్, పుస్తకాలను పంపింది. వీటిని ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో ప్రిన్సిపాల్స్‌తో కలిసి వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు. ఫిబ్రవరి 6వ తేదీన ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో 60 వేల మంది ప్రజలు కలిసి 'చేంజ్ ఫ్రం హ్యూమన్ బీయింగ్ టు బీయింగ్ హ్యూమన్' ప్రతిజ్ఞను చేసారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి స్వయంగా ఈ ప్రతిజ్ఞను చేయించారు. ఒకే ప్రాంగణంలో అత్యధిక సంఖ్యలో యువత పాల్గొని ఈ ప్రతిజ్ఞను చేయడాన్ని గుర్తిస్తూ ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం కల్పించారు. ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ నిక్ వుజిసిక్ సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రతిజ్ఞ అనంతరం యువతను ఉద్దేశించి నిక్ ప్రసంగించారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం ఇటువంటి రికార్డును సాధించడం పట్ల ఏయూ ప్రిన్సిపాల్స్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్స్ ఏ.నరసింహారావు, కె.శ్రీనివాస రావు, టి.శోభశ్రీ, వై.రాజేంద్ర ప్రసాద్, ఎస్.కె భట్టి, జి.శశిభూషణ రావు, దూరవిద్య సంచాలకులు ఆచార్య కె.విశ్వేశ్వర రావు, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎన్.విజయ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కమిషన్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటాం

మంత్రి బొత్స సత్యనారాయణ



విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: మీకు మంచి జరిగిందని భావిస్తేనే ఓటెయ్యండి అడిగే దమ్మున్న నాయకుడు జగన్ అని, చంద్రబాబు పాలనను, జగన్ పాలనను బేరీజు వేస్తే వాస్తవాలు తెలుస్తాయని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. నిజాయితీగా పనిచేస్తున్న సివిల్ సర్వీస్ అధికారులపై ప్రశాంత్ కిషోర్ బృందం నిరాధార ఆరోపణలు చేయడం దారుణం అన్నారు. వారంతా మేము నియమించిన అధికారులు కాదు అని, చంద్రబాబు హయాంలో కూడా పనిచేశారని గుర్తు చేశారు. సోమవారం లాసన్స్ బేకాలనీలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సివిల్ సర్వీస్ అధికారులు చాలా కాలం నుంచి పలువురు ముఖ్యమంత్రుల ప్రభుత్వాల్లో కీలకంగా పనిచేస్తున్నారని వారిలో ఇద్దరో ముగ్గురో కొన్ని పొరపాట్లు చేసినంత మాత్రాన అందరిపైనా అభాండాలు వేసి నిరాధార ఆరోపణలు చెయ్యడం సరి కాదన్నారు. దేశంలో జగన్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజ వేస్తూ పేదరిక నిర్మూలన, విద్య వైద్యం, ఉపాధి కల్పనా రంగాల్లో దేశంలోనే నాలుగో స్థానానికి చేరడం శుభ పరిణామమన్నారు. గతంలో 16వ స్థానంలో వున్న రాష్ట్ర జిడిపి ప్రస్తుతం నాలుగైదు స్థానాల్లోకి వచ్చిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. వీటన్నింటినీ సహించలేని ప్రతిపక్షాలు తమ ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాయన్నారు. సిఎం జగన్ ప్రవేశ పెట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇచ్చాయని, అయితే ఇవేమీ అర్థం కాని ప్రశాంత్ కిషోర్ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారన్నారు. బీహార్లో ప్రజా తిరస్కారానికి గురైన ప్రశాంత్ కిషోర్‌ను ఏపి ప్రజలు ఎలా ఆదరిస్తారని ఆయన సూటిగా ప్రశ్నించారు. చంద్ర బాబు నాయుడు మేనేజ్‌మెంట్ చేస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శించారు. గత టీడీపీ పాలన కన్నా రాష్ట్రంలో తమ పాలన మెరుగు పడిందన్నారు. నాయకుడంటే నమ్మకం, భరోసా ఉండా లన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్‌ను సంపూర్ణంగా నమ్ముతున్నందునే ఎక్కడకు వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. మీ ఇంట్లో మంచి జరిగితేనే ఓటు వేయండి అనే ఏకైక లీడర్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అని అన్నారు. వాలంటీర్స్ మీద ఈసికి లేఖ రాసి వారు తీసుకున్న గోతిలో వారే పడ్డారని విమర్శించారు. తమ ప్రభుత్వం వచ్చాక కరోనా సమయంలో కూడా తలసరి ఆదాయం 1.5 లక్షల రూపాయల నుంచి 2.20 లక్షల రూపాయలకు పెరిగిందన్నారు. అప్పులు చేస్తున్నామని ప్రతి పక్షాలు గగ్గోలు పెడుతున్నాయని, అయితే అప్పులు తేకుండానే 4 వేల రూపాయల పింఛన్ ఇస్తామని చంద్రబాబు ఎలా హామీ ఇస్తున్నారని ప్రశ్నించారు. ఈ మీడియా సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు పాల్గొన్నారు.

10న అన్నవరం గ్రామం నుంచి ప్రచారం

18న భారీ ర్యాలీతో నామినేషన్

కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - ఆనందపురం: ఈనెల 10వ తేదీ అన్నవరం గ్రామం నుంచి ప్రచారం ప్రారంభిస్తానని 18వ తేదీన భారీ ర్యాలీతో నామినేషన్ వేయనున్నట్టు కూటమి టిడిపి అభ్యర్థి, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని పెద్దిపాలెం చెన్నా ఫంక్షన్ హాల్‌లో సోమవారం జరిగిన ఎన్డీఏ సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం మొత్తం గుర్తుంచుకునేలా భీమిలిలో టిడిపి మెజారిటీ సాధిస్తుందన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి టిడిపి 80 శాతం పూర్తి చేసిన పోలవరాన్ని ఐదేళ్లలో 4 శాతం కూడా పూర్తి చేయలేదన్నారు. ప్రత్యేక హోదా, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ, రైల్వే జోన్ వంటి అంశాలను గాలికి వదిలేశారన్నారు. ఐదేళ్లలో ఒక్క కొత్త పరిశ్రమ తీసుకు రాలేకపోయారని, 15 శాతం హామీలను అమలు చేయలేకపోయిన జగన్మోహన్ రెడ్డి 99 శాతం హామీలు నెరవేర్చినట్టు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. నాసిరకం మద్యం తాగిన అనేకమంది అనారోగ్యం పాలవుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని, మద్య నిషేధంపై మాట తప్పిన జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు ప్రజలంతా నిలదీయాలన్నారు. జనసేన భీమిలి ఇన్‌చార్జి పంచకర్ల సందీప్ మాట్లాడుతూ పార్టీ శ్రేయస్సు కాదని రాష్ట్ర శ్రేయస్సు కోసం నిలబడిన మా పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మాట జన సైనికులం ఎవరూ జవదాటమన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి, మాజీ మంత్రి అప్పల నరసింహరాజు, మాజీ ఎమ్మెల్యే కర్రి రాము, బీజేపీ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లపైనే వ్యాపారాలు

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ గోపాలపట్నం ప్రధాన రహదారి ఫుట్ పాత్ ఇప్పుడు దుకాణదారులు, చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను చేసుకునేందుకు మాత్రమే ఉపయోగపడుతుంది. దీంతో పాదచారులు సర్వీస్ రోడ్డు, ఫుట్ ఫాత్‌లపై నడిచే అవకాశంలేక రోడ్డుపైనే నడుస్తుండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఎన్ఏడి కొత్త రోడ్ నుండి గోపాలపట్నం బెహరా ఆసుపత్రి వరకు, ఇటు కుమారి కల్యాణ మండపం నుండి పాత గోశాల వరకు ఇదే పరిస్థితి నెలకొనడంతో అటు వాహన చోదకులు, పాదచారులు ఎప్పుడు ఎటు వైపు నుండి ఏ ప్రమాదం సంభవిస్తుందోనని బిక్కు బిక్కు మంటూ ప్రయాణాలు సాగిస్తున్నారు.

ఫుట్‌పాత్‌ల మీదనే కొందరు వ్యాపారాలు చేస్తుండగా, మరి కొందరు వ్యాపారులు తమ దుకాణాల ముందు ఫుట్‌పాత్‌లను చిరు వ్యాపారులకు అద్దెకు ఇవ్వటం మరింత విమర్శలకు తావిస్తుంది. ఈ ట్రాఫిక్ జామ్‌ల వల్ల సమయమే కాదు ఇంధన వినియోగం కూడా భారీగా పెరుగుతుంది. ఫలితంగా డబ్బు కూడా చాలా వేస్ట్ అవుతుంది. ప్రజాప్రతినిధులు అండదండలతోనే ఫుట్‌పాత్ వ్యాపారాలు వెలుస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయాన్ని ట్రాఫిక్ పోలీస్ అధికార్లకు వివరణ కోరగా ఇప్పటికే జీవీఎంసీ అధికారులకు ఎన్నోసార్లు చెప్పామని సంబంధిత అధికారులు మాకు సహకరిస్తే లా అండ్ ఆర్డర్ పోలీస్‌ల సహాయంతో ఫుట్ పాత్‌లు ఖాళీ చేయిస్తామని అన్నారు.

పూజా సామాగ్రి పేరుతో భక్తుల జేబులకు చిల్లు

విశాలాంధ్ర - సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయం, క్షేత్ర పాలకుడు భైరవ స్వామివారి ఆలయం భక్తులతో కిట కిట లాడింది. అమావాస్య కావటంతో స్వామివారి ఆలయంకు భక్తులు పోటెత్తెరు. దైవం మహిమ వల్ల ఆ ఆలయాలకు గుర్తింపు వచ్చింది. అందులో భాగంగానే ఈ ఆలయానికి వచ్చే భక్తులు తమపై ఉన్న దుష్ట శక్తి ప్రభావాన్ని తొలగించుకునేందుకు స్వామికి పూజలు చేస్తారు.

పూజా సామాగ్రి పేరుతో భక్తుల జేబులకు చిల్లులు పెడుతున్నారని, దేవస్థానం నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుగు తున్నాయని భక్తులు అంటున్నారు.

2024-25 ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లించండి

5 శాతం రాయితీ పొందండి

జీవీఎంసీ కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: 2024-25 ఆర్థిక సంవత్సరమునకై జివిఎంసికి సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను ఏప్రిల్ 30వ తేదీలోగా ఏక మొత్తంగా ఒకేసారి చెల్లించి 5 శాతం రాయితీ (ఎర్లీ బర్డ్ ఆఫర్)ను పొందవచ్చునని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. 2024-25 సంవత్సరం యొక్క జివిఎంసి కి సంబంధించిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులకు సంబంధించి 2024 ఏప్రిల్ 30వ తేదీ లోగా ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను మొత్తం ఒకేసారి చెల్లించి 5 శాతం రాయితీ పొందవచ్చని, ఈ సదవకాశాన్ని పన్ను చెల్లింపుదారులు సద్వినియోగం చేసుకోవాలని కమీషనరు తెలిపారు. సదరు పన్ను చెల్లింపుల కొరకు ప్రజల సౌకర్యార్థమై, జివిఎంసి ప్రధాన కార్యాలయంలో గల సౌకర్యం కేంద్రము, అన్ని జోనల్ కార్యాలయాల సౌకర్యం కేంద్రాలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు పనిచేస్తాయని, ఆదివారం సెలవు దినాలలో కూడా సౌకర్యం కేంద్రాలు పని చేస్తాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా జివిఎంసి వెబ్ సైట్ gvmc.gov.in -- property tax ద్వారా , bharat QR code ద్వారా, జివిఎంసి సౌకర్యం కేంద్రం, అన్ని జోనల్ కార్యాలయాల సౌకర్యం కేంద్రాలలో, ఐడిబిఐ సిరిపురం బ్రాంచ్, ఐసిఐసిఐ ద్వారకా నగర్ బ్రాంచ్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, మధురవాడ బ్రాంచ్, యాక్సిస్ బ్యాంక్ రామనగర్ బ్రాంచీలలోనూ, అన్ని సచివాలయలలోనూ నగదు/డిడి/డెబిట్/క్రెడిట్ కార్డు ద్వారా కూడా ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను చెల్లించి 5 శాతం రాయితీ (ఎర్లీ బర్డ్ ఆఫర్) ను పొందవచ్చునని కమీషనరు తెలిపారు. ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విశాఖ నగరాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ తెలిపారు.

వాహనాల తనిఖీలు

విశాలాంధ్ర - సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ పాత అడవివరంలో ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు చెక్‌పోస్టుల వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఏసీపీ అన్నేపు నరసింహమూర్తి జిల్లాలోకి ఎటువంటి అక్రమ మద్యం, పరిమితికి మించిన నగదు రవాణ కార్యకలాపాలు జరగకుండా నివారించేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహన తనిఖీల సమయంలో ఏవైనా వాహనాలు, వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే అధికారులకు తెలియచేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

1వ వార్డులో ముత్తంశెట్టి ప్రచారం

విశాలాంధ్ర - భీమిలి: వైసీపీ సీనియర్ నాయకులు అక్కరమాని రామానాయుడు పిలుపు మేరకు వార్డు ప్రెసిడెంట్ జగ్గుపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం 1వ వార్డులో చేపట్టారు. 22వ రోజు 1వ వార్డులో జరిగిన గడప గడపకు వెళ్ళి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. భీమిలి నియోజకవర్గంలో గత ఎన్నో ఏళ్ళ నుంచి ఉన్న దీర్ఘకాలిక సమస్యలను చాలా వరకు పరిష్కారం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోడ్పాటుతో 2,500 కోట్లు సంక్షేమం అభివృద్ధి క్రింద ఖర్చు చేయడం జరిగిందని, గత ప్రభుత్వాలు పాలనలో సంకి ఒక నియోజకవర్గంకి కేవలం 4 కోట్లు మాత్రమే నిధులు మంజూరు చేసే పరిస్థితి ఉండేదని, వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి పథంలో నడపడం రాజకీయ చరిత్రలో ఇదే ప్రప్రథమం అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 1వ వార్డు వైసీపీ శ్రేణులు, సచివాలయం కన్వీనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

విజయం స్కూల్‌లో ఉగాది సంబరాలు

విశాలాంధ్ర - కొమ్మాది: మధురవాడ విజయం స్కూల్‌లో సోమవారం ఉగాది సంబరాలు నిర్వహించారు. ప్రిన్సిపల్ డా. కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విశాఖపట్నం కూచిపూడి కళాక్షేత్రం వ్యవస్థాపక దర్శకులు కళా రత్న ఎ.బి. బాల కొండలరావు, విశిష్ట అతిథులుగా అసోసియేట్ ప్రొఫెసర్ ఫైన్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ (గీతం) డా. కొండుపర్తి మాల్యద, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫైన్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం అనుకూల ఆనంద శ్రీహరి, జాతీయ అవార్డు గ్రహీత తబలా ఆర్టిస్ట్ ఆల్ ఇండియా రేడియో ఎ గ్రేడ్ ఆర్టిస్ట్ డి.ధనంజయ, కొరియోగ్రాఫర్ కొచ్చిపూడి ప్రదర్శకుడు ఆదిత్య అనుకూల హాజరయ్యారు. చిన్నారులు సాంప్రదాయ నృత్యాలతో అలరించారు. అనంతరం ముఖ్య అతిథులను స్కూల్ యాజమాన్యం ఉగాది పురస్కార అవార్డులు ప్రధానం చేసి ఘనంగా సత్కరించింది.

75వ వార్డులో సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: స్థానిక 75వ వార్డులో టీడీపీ నాయకులు సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం చేశారు. 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టోను వివరించారు. 20లక్షల మందికి ఉపాధి కల్పన, అప్పటి వరకు ప్రతి నెల ప్రతి నిరుద్యోగికి నెలకి 3,000 నిరుద్యోగ భృతి, స్కూల్ కి వెళ్ళే ప్రతి విద్యార్థికి

సంవత్సరానికి 15,000/-, ప్రతి రైతుకూ సంవత్సరానికి 20,000/- ఆర్థిక సహాయం, ప్రతి ఇంటికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్‌లు ఉచితముగా అందిస్తామని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500/- ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, మొల్లి రమణ ములకలపల్లి పెంటయ్య, పులి శ్రీరామ రెడ్డి, దొమ్మేటి పెరుమాళ్, నక్క సింహాచలం, మొల్లి చిట్టిబాబు, బాబురావు, దొమ్మేటి సోము నాయుడు, నామాల శ్రీకాంత్, కాకినాడ అప్పల రాజు, దొమ్మేటి అప్పారావు, బస అప్పల రెడ్డి, అండి బోయిన రాము నాయుడు, గొందేసీ రామిరెడ్డి, మొల్లి అప్పారావు, శ్రీముసిరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టర్ డా ఎ.మల్లికార్జున జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాదంతా జిల్లా ప్రజలకు అన్ని శుభాలు కలగాలని, ప్రతి ఒక్కరూ సుఖ: సంతోషాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని కలెక్టర్ తెలిపారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ క్రోధి నామ సంవత్సరంలో సిరిసంపదలు, ఆనందాలు వెల్లివిరియాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ పండుగను ప్రజలందరూ సంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని, శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

IN THE HONOURABLE COURT OF THE VII SPECIAL MAGISTRATE AT: VISAKHAPATNAM
C.C.1695/2019

Between:
Lakshmi Finance Private Limited,
Rep.by its special power of Attorney Kondra Anand ... Complainant
And
Universal Mining Corporation,
Rep by its Proprietor Mangi Ajay Kumar ...Accused

NOTICE

To,
Accused:
Universal Mining Corporation, Rep by its **Proprietor: Mangi Ajay Kumar,** S/o. M. Subash (L), Hindu, aged 53 years, D.No.30-15-194, Dabagardens, Main Road, Visakhapatnam -530020.

Please take notice that the above C.C.No.1695/2019, which is filed by the complainant against you under Section 138 & 142 of N.I Act wherein the Hon'ble Court ordered to issue NBW against you and the same is pending, the Hon'ble Court ordered to issue proclamation under Section 82(1) Cr.P.C., to execute the NBW as per Sub-Section 2 Clause (1) (a) to (c) and the matter posed to **15-04-2024** for your notice. If you have any objection you may attend either perso-nally or through an Advocate before the above said Court at **10:30 A.M** on **15-04-2024**, failing which the matter will be decided exparte in your absence.

(By Order of the Hon'ble Court)
TULALA VENKATESWARA RAO,
KURUMUJI KOTESWARA RAO
Advocates
Visakhapatnam-02, **Cell: 9985747149.**

20వ వార్డ్ లాసన్స్ బే కాలనీలో ఎంవీవీ విస్తృత ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర – విశాఖ సిటీ: తూర్పు నియోజకవర్గం 20వ వార్డులో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆయన ఎన్నికల ప్రచారం 84వ రోజుకు చేరుకుంది. ప్రజలు ఎన్నికల ప్రచారంలో నీరాజనాలు పలుకుతున్నారు. ఈ మేరకు సోమవారం విశాఖ స్థానిక జీవీఎంసీ 20వ వార్డు లాసెన్స్ బే కాలనీ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ నుండి నిర్వహించిన ఎన్నికల ప్రచారం వార్డు కార్పొరేటర్ మువ్వల లక్ష్మి సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవివి మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలు కొనసాగాలంటే, ఏపీ అభివృద్ధి మరింత అభివృద్ధి చెందాలంటే మరలా ఏపీ సీఎం జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

శివాజీపార్క్ వాకర్స్‌తో ముచ్చట

జీవీఎంసీ 17, 20వ వార్డ్ శివాజీపార్కులో వాకర్స్ పార్కులలో వాకర్స్‌ను, స్కేటింగ్ చేసిన చిన్నారులను, సీనియర్ సిటిజన్స్‌ను సోమవారం ఉదయం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి వారితో మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

నుకాలమ్మను దర్శించుకున్న వైసీపీ నాయకులు

విశాలాంధ్ర – గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 91వ వార్డు పరిధిలోని మెయిన్ రోడ్డు గోపాలపట్నం నూకాలమ్మ అమ్మవారి గుడి వద్ద రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు మజ్జిగ, ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్, జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు, పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు పేడాడ రమణి కుమారి పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూకాలమ్మని దర్శించుకున్న ఎమ్మెల్యే అదీప్

విశాలాంధ్ర – పెందుర్తి: జీవీఎంసీ 93వ వార్డు కృష్ణ నగర్,95వ వార్డు వరలక్ష్మి నగర్లో కొత్త అమావాస్య సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ శ్రీ నూకలమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బంటా కాలనీలో అమ్మవారిని దర్శించుకొని కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్న సంతర్పణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యతిరాజుల నాగేశ్వర రావు, బండి సత్తిబాబు, తమర్ల నర్సింగ్,వినోద్, సురిశెట్టి సూరిబాబు, రామకృష్ణ,కుమార్,శంకర్, జగదీష్ ,గొల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వినూత్న రీతిలో గుంటూరు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర – పెందుర్తి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా పెందుర్తి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న విశాఖపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏపీ గిడ్డంగుల శాఖ మాజీ డైరెక్టర్ గుంటూరు వెంకట నరసిం హారావు వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నారు. పార్టీలకతీతంగా నాయకులు కార్యకర్తలు ప్రజాసంఘాలు జర్నలిస్ట్ సంఘాలతో మమేకమవుతూ తన ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇప్పటివరకు పెందుర్తి సబ్బవరం పరవాడ మండలాల్లో మతపెద్ద ఎన్నికల ప్రచారం పూర్తి చేసిన నరసింహారావు రెండో దఫా పరవాడ మండలంలో సోమవారం ప్రచారం ప్రారంభించారు. తన ఆరాధ్య దేవత బురుజుపేటలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి పరవాడ మండలానికి వెళ్లి పలు గ్రామాల్లో పర్యటించి పలువురు నాయకులను కలిసి మద్దతు కోరారు. ఆయన వెంట మనోహర్ నాయుడు, ప్రభాకర్, వివిఎస్ఎన్ మూర్తి తదితరులు ఉన్నారు.

శ్రీ రక్షణ తల్లి నూకాంబికను దర్శించుకున్న పంచకర్ల

విశాలాంధ్ర –పెందుర్తి: జీవీఎంసీ 93వ వార్డు ప్రహ్లాదపురంలో కొలువున్న శ్రీ రక్షణ తల్లి నూకంబిక అమ్మవారిని పెందుర్తి నియోజకవర్గం ఉమ్మడి ఎన్డీఏ జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు, 96 వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, 93వ వార్డు కార్పొరేటర్ కన్నా తదితరులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని పంచకర్ల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉమామహేశ్వర, 93 వార్డు టిడిపి వార్డు అధ్యక్షులు గంగవరహాలు, బలిరెడ్డి శ్రీనివాసరావు, కర్రి నూకరాజు, భాను, నాగరాజు, జనసేన వార్డు అధ్యక్షులు తామాడి ఆది బాబు, పెందుర్తి నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు కోరుకొండ వరాహ నరసింహ నక్క సోమశేఖర్ యాదవ్ దున్న రాము బల్ల రవి సిహెచ్ రవి శ్రీను రామచంద్రరావు తదితర జనసేన టిడిపి నాయకులు పాల్గొన్నారు

వైభవంగా శ్రీ నూకాంబిక జాతర

విశాలాంధ్ర – పెందుర్తి: కొత్త అమావాస్య పర్వదినం పురస్కరించుకొని శ్రీ నూకాంబిక అమ్మవారి జాతరలు అత్యంత భక్తి ప్రపత్తులతో జరిగాయి. ఉదయం నుండి అమ్మవారి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. పెందుర్తిలో శ్రీ నూకాంబిక అమ్మవారి జాతర అత్యంత వైభవంగా జరిగింది. వేల సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భారతీయ జనతా పార్టీ పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గొర్లెరాము నాయుడు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని పాడిపంటలు వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిజెపి నాయకులు ప్రసాద్ వెంకటేష్ తదితరులు ఉన్నారు. అలాగే జీవీఎంసీ 89 వ వార్డు నరవ గ్రామంలో నూతనంగా నిర్వహించిన శ్రీ నూకాలమ్మ ఆలయంలో జాతర ఘనంగా జరిగింది. వేద పండితులు శాస్త్రోక్తంగా అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, వైసిపి ఇన్చార్జ్ ఆడారి ఆనంద్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, జీవీఎంసీ టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఉషస్సులు పంచే ఉగాదికి స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: తెలుగు ప్రజల తొలి పండగ ఉగాది. షడ్రుచుల సమ్మేళనంగా నిలిచే ఈ ఉగాది పండుగను తెలుగు ప్రజలంతా ఘనంగా నిర్వహించుకుంటారు. వైవిధ్యతకు నెలవైన మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో ప్రత్యేకం. నగరానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మిల్లెట్స్ తో ప్రత్యేకమైన చిత్రాన్ని తీర్చిదిద్దారు. ఉగాది అనగానే గుర్తుకు వచ్చే ఉగాది పచ్చడి, కోకిల, మామిడికాయలు వంటివి ఈ చిత్రంలో ఆయన ఎంతో సహజత్వం ఉట్టిపడే విధంగా తీర్చిదిద్దిన విధానం ప్రశంసనీయం. ప్రజల్లో చిరుధాన్యాల పట్ల అవగాహన పెంచాలని వాటి ప్రాముఖ్యత ప్రజలు తెలుసుకుని వాటి వినియోగాన్ని పెంపొందించి ఆరోగ్య జీవనం గడపాలనే ఉద్దేశంతో గత ఏడాదికాలంగా విజయ్ కుమార్ మిల్లెట్స్‌తో వందలాది చిత్రాలను తీర్చిదిద్దారు.తన కళకు ఒక సామాజిక సందేశాన్ని జోడిస్తూ మిల్లెట్స్ మాత్రమే ఉపయోగించి ఇటువంటి చిత్రాలను ఎన్నో తీర్చిదిద్ది విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

గుడిలోవ సరస్వతి విద్యా విహార్‌లో ఉగాది సంబరాలు

విశాలాంధ్ర – ఆనందపురం: శ్రీ సరస్వతి విద్యా విహార గుడిలోవ నందు ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య వక్తగా పూర్వ విద్యార్థి బాలి రవిగా ఉగాది విశిష్టతన గూర్చి పలు అంశాలు విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులచే అష్టావధానం, పంచాంగ శ్రవణం, నృత్యం, గీతా లాపన, కవితలు, పద్యాలు, శ్లోకాలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించింది.

6గురు వేద పండితులు, అర్చకులకు ఉగాది పురాష్కారాలు

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లాలోని 6గురు వేద పండితులు, అర్చకులకు ఉగాది పురష్కారాలను అందజేస్తున్నట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష తెలిపారు. ఈ పురష్కారం కింద ఒక్కొక్కరికి రూ.10,116/- నగదు బహుమతిని ఉడా చిల్డ్రన్స్ ఎరినాలో నిర్వహించే ఉగాది వేడుకల్లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. పోర్టు ఏరియాలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు అనంత వెంకట వరాహా క్రిష్ణమాచార్యులు, పద్మనాభం మండలం పెంట గ్రామంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ అర్చకులు బి.బుచ్చమ్మ, ఆనందపురం మండలం కొల్లివానిపాలెంలోని శ్రీరామాలయం అర్చకులు వి.నరసింహాచార్యులు, బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం ప్రధాన అర్చకులు కొడమంచిలి శ్రీనివాసశర్మ, అర్చకులు వాడపల్లి గోపాలాచార్యులు, సామవేద పండితులు కోటా పంచముఖి శర్మలకు నగదు బహుమతితో పాటు దుస్సాలువ, ధ్రువీకరణ పత్రంతో ఘనంగా సత్కరించనున్నట్లు ఆమె వివరించారు.

ట్వింకిల్ విద్యానికేతన్‌లో ఉగాది సంబరాలు

విశాలాంధ్ర – పెదగంట్యాడ: ట్వింకిల్ విద్యానికేతన్‌లో ఉగాది సంబరాలు అంబరాన్ని అంటాయి. ప్రిన్సిపాల్ శాంతి మాట్లాడుతూ ఉగాది – వసంతాలకు గల అవినాభావ సంబంధం ఉందని, సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయం కాలాది త్రికాలములకు ఉషాదేవతయే మాతృస్వరూపం అన్నారు. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడే అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణైతికంగా చెప్పబడిందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను వైసిపీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చండి

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి భరోసా కల్పించాలని జర్నలిస్టు సంఘాల నేతలు కోరారు. ఈ మేరకు నగరంలోని బీచ్ రోడ్‌లో గల వైసిపి లోక్‌సభ అభ్యర్థి ఎన్నికల కార్యాలయంలో సోమవారం విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను కలసి వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ఆయనతో చర్చించారు. సుదీర్ఘకాలంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పెండింగ్‌లో ఉందని నాలుగు నెలల కిందట జీవో నెం.535ను విడుదల చేసి కూడా ప్రక్రియను పూర్తి చేయలేదని వారి దృష్టికి తెచ్చారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగానే జర్నలిస్టులకు నెలకు రూ.10 వేలు చొప్పున పెన్షన్లు, కోవిడ్‌తో చనిపోయిన జర్నలిస్టులకు జీవో ప్రకారం రూ.5లక్షల పరిహారం, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపర్ కమిటీలు, మీడియా కమిషన్ ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ కార్డులు ఉచితంగా జారీ, ప్రమాద బీమా సౌకర్యం సమస్యల పరిష్కారానికి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి భరోసా ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు ఇస్తామని, కరోనాతో చనిపోయిన వారికి పరిహారం, జర్నలిస్టులపై దాడులు నివారణకు కమిటీలు ఏర్పాటు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. మంత్రిని కలిసిన వారిలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (ఎల్ఎంఏ) అధ్యక్షుడు వి.సత్యనారాయణ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె.చంద్రమోహన్, జాప్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.ఎం.కీర్తనరావు, డబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు దొండా రమేష్, ఏపీజేయు జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, సీనియర్ జర్నలిస్టు ఎం. శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

నేడు చిల్డ్రన్ ఎరీనాలో ఉగాది వేడుకలు

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో మంగళవారం శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు జరగనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ ఉగాది వేడుకలకు అందరూ ఆహ్వానితులేనని వివరించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఛాంబరులో సంబంధిత అధికారులతో సమీక్షించారు. మంగళవారం ఉదయం 09.00గం. లకు కార్యక్రమాలు ప్రారంభమై 11.00 గం.లతో ముగుస్తాయని అన్నారు. తెలుగు నూతన సంవత్సర ఉగాది వేడుకల్లో తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ వస్త్రధారణలో జిల్లా అధికారులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకల్లో పంచాంగ పఠనం, సాంప్రదాయ నృత్యాలు, వేద పండితులు, అర్చకులకు సత్కారం, ఉగాది పచ్చడి పంపిణీ వంటి తదితర కార్యక్రమాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు శ్రీనివాస ఫణి, రెవెన్యూ డివిజనల్ అధికారి డి. హుస్సేన్ సాహెబ్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి డా. జి.జయదేవి, ఏపీటిడిసి జాయింట్ మేనేజర్ హరిరామ్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఎస్.వి.రమణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూకాలమ్మ అమ్మవారిని దర్శించిన ఆడారి

విశాలాంధ్ర – మర్రిపాలెం : పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని పలు వార్డుల్లో నూకాలమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ దంపతులు దర్శించుకున్నారు. ఆయా దేవాలయాల కమిటీ సభ్యులతో కలిసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. 92వ వార్డు పరిధిలోని పద్మనాభపురం నూకాలమ్మ అమ్మవారిని ఆలయ కమిటీ ఆహ్వానం మెరకు స్థానిక నాయకుల తో కలిసి అ మ్మవారిను దర్శించుకున్నారు. అలాగే 91వ వార్డు పరిధిలోని గోపాలపట్నం మెయిన్ రోడ్ వద్ద వెలసిన నూకాలమ్మ అమ్మవారి గుడి వద్ద రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ మజ్జిగ వితరణ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. 89 వార్డ్ లో గల నుకాలమ్మ వారి ఆలయ కమిటి నేతృత్వంలో అమ్మవారిని దర్శించుకున్నారు. 57 వార్డ్ లో గల నుకాలమ్మ వారి ఆలయాలంలో స్థానిక నేతలతో కలిసి దర్శించుకున్నారు. అలాగే 56 వార్డ్ లో గల నుకాలమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. 40 వార్డ్ లో గల నుకాలమ్మ వారి ఆలయాలంలో కమిటీ ఆహ్వానం మేరకు స్థానిక నేతలతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం 63వ వార్డ్‌లో గల నుకాలమ్మ వారి ఆలయ కమిటీ, స్థానిక నాయకులతో కలిసి. దర్శించుకున్నారు. 62వ వార్డ్‌లో గల నుకాలమ్మ వారి ఆలయ కమిటీ, స్థానిక నాయకులతో కలిసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. 58 వార్డ్ లో గల నుకాలమ్మ వారి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. 60వ వార్డ్‌లో గల నుకాలమ్మ వారి ఆలయాలు కమిటీ నేతృత్వంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికి శ్రీ క్రోధి నామ ఉగాది శు భాకాంక్షలు తెలిపారు. ప్రజలందరికి శ్రీశ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారి కృపా కటాక్షాలు ఉండాలని, సిరి సంపదలు, సంపూర్ణ ఆరోగ్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. ఈ ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న తనను ఎమ్మెల్యే గా గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.

వైర్ రాడ్ మిల్ 2 ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలి

విశాలాంధ్ర – కూర్మన్నపాలెం: వైజాగ్ స్టీల్‌ప్లాంట్ వైర్ రాడ్ మిల్ 2ని స్థాపించిన అనతి కాలంలోనే వార్షిక ఉత్పత్తి 6 లక్షల టన్నుల రికార్డ్ స్థాయి ఉత్పత్తి సాధించింది. ప్లాంట్‌లో నూతన వేతన ఒప్పందం ఇంకా అమలు కానప్పటికీ, ప్రొడక్షన్ ఇన్సెంటివ్‌ని భారీగా తగ్గించినప్పటికి, ఇతర ఆర్థిక ప్రయోజనాలు నిలిపి వేసినప్పటికీ, కార్మికులు ప్లాంట్ మీద మమకారంతో, బాధ్యతతో, అకుంఠిత దీక్షతో, రేయింబవళ్లు కష్టపడి పని చేసి రికార్డ్ స్థాయిలో గత ఆర్థిక సంవత్సరం 6 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించిన సందర్భంగా డబ్ల్యు.ఆర్.యం 2 ఉద్యోగులందరికి ప్రోత్సాహక బహుమతులు అందించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సి.జి.యం (వర్క్స్) అజయ్ కుమార్ సోబితి, సి.జి.యం. (మిల్స్) శ్రీనివాస్ ప్రసాద్, డి.జి.యం. (ప్లాంట్ హెచ్ ఆర్) చక్రవర్తి, వైర్ రాడ్ మిల్ 2 విభాగాధిపతి కె.వి. దినకర్‌లను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ప్రధాన కార్య దర్శి కామ్రేడ్ రామస్వామి, డబ్ల్యూఆర్‌యం 2 కార్యదర్శి సి.హెచ్. అరుణ్, అధ్యక్షులు ఆర్.రామ్మోహన్, త్రిఫ్ట్ డైరెక్టర్ కర్రి శ్రీనివాస్, యస్. సంతోష్ కుమార్, టి.శ్రీనివాసులు, వి.వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పండితులకు ఘన సన్మానం

విశాలాంధ్ర – భీమిలి: రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో పదవీ విరమణ చేయుచున్న తెలుగు, హిందీ భాషల పండితులకు 10వ తరగతి మూల్యాంకన కేంద్రంలో ఘన సన్మానం జరిగినట్లు పండిత పరిషత్ అధ్యక్షులు వై.దయానంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు నుంచి ఇద్దరు, హిందీ నుంచి నలుగురు పండితులను సన్మానించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉత్తరాంధ్ర ఆర్జెడి విజయభాస్కర్ రిటైర్ అవుతున్న పండితులను గురించి మాట్లాడుతూ 62 సంవత్సరాలు నిండినప్పటికీ కూడా (కుసుమ కుమారి హిందీ) వచ్చి 10వ తరగతి మూల్యాంకన చేసినందుకు అభినందించారు. విశాఖ జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ మాట్లాడుతూ జాతీయ భాష, మాతృభాష పిల్లలకు చాలా అవసరం వాటిలో స్పష్టంగా మాట్లాడటం, చదవడం, రాయటం, గ్రమటికల్ మిస్టేక్ లేకుండా ఎప్పుడైతే మాట్లాడుతూ ఉంటారో వారు కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌లో అదేవిధంగా అన్ని సబ్జెక్టుల్లో కూడా వాళ్ళు ప్రథమ శ్రేణిలో ఉంటారని అందువలన భాషలు బాగా నేర్చుకోవాలని పండితులు కూడా వాళ్లకి నైతిక విలువలు నేర్పుతూ భాషాభివృద్ధి కొరకు పాటుపడాలని తెలిపారు.

విశాఖ జిల్లా పండిత పరిషత్ ప్రధాన కార్యదర్శి టి.ఎస్.వి. ప్రసాదరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఈ రోజున వేపాడ నుంచి శ్రీనివాసరావు, తోట గరువు స్కూల్ నుంచి పద్మావతి గారు చంద్రంపాలెం నుంచి పిఎస్ఎస్ లక్ష్మి, ఎండాడ నుండి ఎండాడ ప్రధానోపాధ్యాయురాలు పరిపూర్ణ, ఆనందపురం హై స్కూల్ నుంచి మున్నా భేగం, హిందీ గుర్రంపాలెం పండితురాలు కుసుమ కుమారి 62 సంవత్సరాలు వచ్చినప్పటికీ కూడా స్పాట్ చేసినందుకు డీఈఓ, ఆర్జెడి వారి సేవల్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి గౌరీ శంకర్, డైట్ ప్రిన్సిపాల్ ముత్యాల నాయుడు, ఎస్ఎస్ఏ పీవో శ్రీనివాసరావు, డిసిపి చైర్మన్ కృష్ణ కుమార్, హెచ్ఎం అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడ్రాజు, కోడింగ్ సిసిఓలో మురళి, సంఘ ప్రతినిధులు శంకర్, టీవీ రమణ, శివా మధుమతి తదితర పండిత మిత్రులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ నిధులతో కట్టిన రూ.ఎనిమిది కోట్ల భవనం బొత్సా ఎన్నికల కార్యాలయమా..?

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం: విశాఖ నగరానికి స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా కిర్లంపూడి లే అవుట్‌లోని జీవీఎంసీ అతిథి గృహాన్ని ఎనిమిది కోట్ల రూపాయలతో పునరుద్ధరించారని, ప్రభుత్వ అతిదులు వుండాల్సిన ఆ అతిథి గృహం ఇప్పుడు బొత్స సతీమణి బొత్స ఝాన్సీ ఎన్నికల కార్యాయలంగా మారిపోయిందని జనసేన 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. సోమవారం సాయంత్రం పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత మంత్రులు ప్రభుత్వ గృహాలను వదిలి వేయాలని, అందుకు విరుద్ధంగా బొత్స జీవీఎంసీ అతిథి గృహాన్ని విశాఖ ఎంపీగా పోటీ చేస్తున్న భార్య ఝాన్సీ ఎన్నికల ప్రచార కార్యాలయంగా మార్చేసి నిబంధనలను తుంగలోకి తొక్కారన్నారు. పొద్దున లేచిన దగ్గర నుంచి నీతి సూత్రాలు వల్లించే బొత్సా చేసేవన్నీ అక్రమ పనులే అని, అడుగడుగునా స్పష్టమౌతోందన్నారు. తొలిసారి మంత్రిగా వోక్స్ ఓగన్ కుంభకోణానికి పాల్పడి తొమ్మిది కోట్లరూపాయల ప్రభుత్వ నిధులను పోగొట్టిన ఆయన, విద్యా శాఖా మంత్రిగా టీచర్ల బదిలీలలో కోట్ల రూపాయలు లంచాలు తీసుకొన్నారన్నారు. ఏ శాఖలో ఉన్నా బొత్స అక్కడ స్కామ్ చేసేమంత్రిగా పేరొందారన్నారు. ఈ సమావేశంలో చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జి రాజు, టీడీపీ జిల్లా ప్రచార కార్యదర్శి పోతన్నరెడ్డి, బంటు రవి పాల్గొన్నారు.

దక్షిణంలో వంశీకృష్ణ శ్రీనివాస్ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర – విశాఖ కలెక్టరేట్: స్థానిక 38వ వార్డ్‌లో ఎన్నికల ప్రచారంలో దక్షిణ నియోజకవర్గ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. పంజా జంక్షన్ నుంచి స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గాజు గ్లాసు గుర్తుపై తనకు, సైకిల్ గుర్తుపై ఎంపీ అభ్యర్థి భరత్‌కి ఓటు వేయాలని వంశీ అభ్యర్థించారు. అనంతరం బుక్కా వీధి, కంచర వీధి, పెద్ద కాలువ, చిన్న కాలువ, బీచ్ రోడ్‌లో ప్రచారం కొనసాగించారు. ఆయా ప్రాంతాల్లో పర్యటించిన వంశీ కి స్థానిక ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంధర్బంగా వంశీ గారు మాట్లాడుతూ దక్షణ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అయిన వెంటనే ప్రతి సమస్యను పూర్తి చేసేలా కార్యాచరణ రూపకల్పన చేస్తామన్నారు. ప్రతి సమస్యను సొంత సమస్యగా పరిగణిస్తాను అన్నారు. కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బిజెపి శ్రేణులతో పాటు వివిధ వార్డ్‌ల కార్పొరేటర్‌లు, నాయకులు పాల్గొన్నారు.

17న శామ్‌సంగ్ ఏఐ టీవీల శ్రేణి విడుదల

విశాలాంధ్ర – విశాఖ సిటీ: శామ్‌సంగ్, భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, తన తాజా శ్రేణి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్-పవర్డ్ టెలివిజన్‌లను ఏప్రిల్ 17, 2024న ప్రారంభించేందుకు సిద్ధమవుతోందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఏఐ టెలివిజన్‌ల యొక్క రాబోయే ఆవిష్కరణ ఈ సంవత్సరం ప్రారంభంలో శామ్‌సంగ్ యొక్క ముఖ్యమైన ఏఐ సంబంధిత ప్రకటనలను అనుసరించిందన్నారు. జనవరిలో, శామ్సుసంగ్ గాలక్సీ ఎస్ 24 సిరీస్‌తో తన స్మార్ట్‌ఫోన్‌ల కోసం గాలక్సీ ఏఐని పరిచయం చేసిందనీ, ఇటీవలే, ఇది తన గృహోపకరణాల కోసం బెస్పోక్ ఏఐని ఆవిష్కరించిందన్నారు.

శామ్‌సంగ్ యొక్క నియో క్యూ ఎల్ఈడి 8కే సిరీస్, నియో క్యూ ఎల్ఈడి 4కే సిరీస్, ఓఎల్ఈడి సిరీస్‌లు అన్నీ ఈ సంవత్సరం ఏఐ పవర్డ్‌గా ఉంటాయని భావిస్తున్నారన్నారు. శామ్‌సంగ్ భారతదేశంలో తన కొత్త లైనప్ ఏ ఐ టీవీ లను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వినియోగదారుల కోసం ముందస్తు ఆర్డర్‌లను ప్రారంభించిందన్నారు.